# మల్లియలు

మమతానురాగాల, మానసవీణను పలికించే, మల్లియలు;
మానినీ కేశ సంపదనొప్పారించు,ప్రేమ, వాత్సల్యాల
సంకేతమైన మల్లియలు, ధవళ కాంతులీనుచూ,
సుగంధ పరిమళాలు,వెదజల్లు మల్లియలు;
మనుగడ క్షణికమైనా మహానందం చేకూర్చే మల్లియలు
మాలగా పరమేశ్వర కంఠసీమనలంకరించు,
మల్లియలు, నా మనసంతా నిండి,పరవసింప జేస్తుంటే
ఎన్నటికైనా నా మాలలో మల్లియనై హృదిచేరాలని
ఆకాంక్షచెలరేగుతుంటే చెప్పలేనిదా ఆనందం,
హృద్యోల్లాస రమణీయ, మహదానందం!

వెంకట్రామయ్య పుట్రేవు